



## రోడ్డు ప్రమాదంలో
# యువతి మృతి







# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు : 10

# యజ్ఞం వేద రసాయనక క్రియ

విశ్వంలోని అంతర్గత శక్తుల నుండిభూమండలానికి వర్షాన్ని స్వచ్ఛమైన ప్రాణవాయువును తగినంతగా చేకూర్చుక్రియ యజ్ఞం వేదాల నుండి సృష్టి జరిగిన ఈ యజ్ఞక్రియ ఒకప్పుడు ప్రపంచమంతా వ్యాపించి ఉండేదని దాని ద్వారానే తగినంత వర్షం ప్రాణవాయువు అందించే ప్రక్రియను వేదాలు వేద ఋషులు ఏర్పాటు చేశారు. స్పష్టమైన మంత్రోచ్ఛారణ తో పాటు నెయ్యి వివిధ వృక్షాల సమిధలను  అనగా పుల్లలను మండించి వాటి పొగ ద్వారా సూర్య మండలం తో పాటు వివిధ ఇతర మేఘ మండలాల్లో ఉన్న మంచు రూపంలో ఉన్న నీటిని కరిగించి వర్షంగా కురిపిస్తాయి



# హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

హుస్నాబాద్

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద  క్విట్ ఇండియా డే సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులర్పించారు.  ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడానికి భారత దేశంను వదిలి ఆంగ్లేయులు వదిలి వెళ్ళిపోవాలని పిలుపునిచ్చిన దినం అన్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మహాత్మా గాంధీ నాయకత్వంలో శాంతియుతంగా అహింసా మార్గంలో భారతదేశానికి వదిలిపెట్టమని పిలుపునిచ్చి 83 సంవత్సరాలు అయిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరిస్తూ వారందరికీ నివాళులు అర్పిస్తున్న అన్నారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ మతపరమైన అంశాల ద్వారా ప్రేరేపిస్తూ దేశాన్ని విభజన వైపు తీసుకుపోయే సందర్భంలో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నఫ్రత్ చోడో భారత్ జోడో అని మన నాయకులు రాహుల్ గాంధీ గారి దేశవ్యాప్తంగా తిరుగుతూ చెప్తున్నారన్నారు. ఆనాడు మనం స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనకపోవచ్చు మన పెద్దలు అనేకమంది ప్రాణాలర్పించి పోరాటం చేసి సాధించుకున్న ఈ స్వాతంత్రాన్ని భావితరాలకు జీవించే హక్కు స్వేచ్ఛ హక్కు అన్ని రకాల హక్కులు పొందాలంటే ప్రజాస్వామిక రాజ్యాంగ రక్షణ కొనసాగాలన్నారు. ప్రతి పౌరులను, వ్యవస్థను కాపాడుకునే భాగంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యునిగా  మనమంతా కలిసి ముందుకు నడవాలన్నారు. భవిష్యత్తులో మన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు.




# హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన






**హుస్నాబాద్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద క్విట్ ఇండియా డే సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడానికి భారత దేశంను వదిలి ఆంగ్లేయులు వదిలి వెళ్ళిపోవాలని పిలుపునిచ్చిన దినం అన్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మహాత్మా గాంధీ నాయకత్వంలో శాంతియుతంగా అహింసా మార్గంలో భారతదేశానికి వదిలిపెట్టమని పిలుపునిచ్చి 83 సంవత్సరాలు అయిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరిస్తూ వారందరికీ నివాళులు అర్పిస్తున్న అన్నారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ మతపరమైన అంశాల ద్వారా ప్రేరేపిస్తూ దేశాన్ని విభజన వైపు తీసుకుపోయే సందర్భంలో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నఫ్రత్ చోడో భారత్ జోడో అని మన నాయకులు రాహుల్ గాంధీ గారి దేశవ్యాప్తంగా తిరుగుతూ చెప్తున్నారన్నారు. ఆనాడు మనం స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనకపోవచ్చు మన పెద్దలు అనేకమంది ప్రాణాలర్పించి పోరాటం చేసి సాధించుకున్న ఈ స్వాతంత్రాన్ని భావితరాలకు జీవించే హక్కు స్వేచ్ఛ హక్కు అన్ని రకాల హక్కులు పొందాలంటే ప్రజాస్వామిక రాజ్యాంగ రక్షణ కొనసాగాలన్నారు. ప్రతి పౌరులను, వ్యవస్థను కాపాడుకునే భాగంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యునిగా మనమంతా కలిసి ముందుకు నడవాలన్నారు. భవిష్యత్తులో మన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమం జరుపుతున్నమంటే వారి పోరాటాలు గుర్తు చేసుకోవడం గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, అంబేద్కర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక సమరయోధులను గుర్తు చేసుకుంటున్నాం అన్నారు. అప్రజాస్వామిక వాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మా రవీందర్ , వల్లపు రాజు, సరోజన, పూదరి శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల రాదా, బోనగిరి రజిత, గడిపే రమా, కమలమ్మ, సునీత, రమాదేవి, ఆయా మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో శృతి మృతి








**సిద్దిపేట( ప్రజా జ్యోతి ) సిద్దిపేట** కేంద్రంలో కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో శృతి అనే యువతి మృతి చెందింది నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన నాగిల్ల శ్రీనివాస్ అక్క, మేన కోడలు శృతిని కారులో నర్మెటకు తీసుకు వెళ్తుండగా నర్సాపురం చౌరస్తా వద్ద వెనుక వైపు నుండి బస్సు కారును ఢీ కొట్టగా కారులో వెనుక సీటులో ప్రయాణిస్తు శృతి మృతి చెందింది, నర్మేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగిళ్ల శ్రీనివాస్, అక్క లక్ష్మీ ఇరువురు స్వల్ప గాయాలతో. హాస్పటల్ తరలించారు

## మహేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేంద్రలోని ప్రభుత్వం ఆసుపత్రిలో గత నెల 27వ. తేదీ నా నందిగామ గిరి వర్మ అనే బాలుడు సాయంత్రం సమయంలో బయట ఆడుకుంటుండగా గాజు పెంకు కాళికి గుచ్చుకోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లారు.డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యంగా అక్కడే డ్యూటీ లో ఉన్న గేట్ వాచ్మెన్ తో కుట్లు వేయించడం వల్ల గాజు పెంకు కాలులోనే ఉండగానే కుట్లు వేయడం దారుణం.

# కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్అండ్టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్అండ్టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్అండ్టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది. కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయుల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు (బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమా ణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్డ్గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ–పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయపడింది. ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

# గూడెం వారింట రాఖీ పండుగ

**-ఎమ్మెల్యే జీఎంఆర్ సహా కుటుంబ సభ్యులకు సోదరీమణుల రాఖీలు**



**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 9:** సోదర సోదరీమణుల మధ్య అపూర్వమైన అనుబంధాన్ని ప్రతిబింబించే రక్షాబంధన్ పండుగ శనివారం గూడెం వారి ఇంట ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసం పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఉదయం నుంచే కుటుంబ సభ్యులు, బంధువులు మహిళ నాయకులు, ఒక చోట చేరి రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడెం మహిపాల్ రెడ్డి సోదరీమణులు నర్సమ్మ, సువర్ణలు ఎమ్మెల్యే జీఎంఆర్ తో పాటు ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డికి ప్రేమతో రాఖీలు కట్టి అనుబంధాన్ని పంచుకున్నారు, వీరితో పాటు గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె కొలన్ రాజేశ్వరి రెడ్డి తన సోదరుడు గూడెం విక్రం రెడ్డికి రాఖీ కట్టారు. కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె రుధిర, గూడెం విక్రం రెడ్డి కుమార్తె మహిరలు తమ సోదరులు అక్షయ్ రెడ్డి, నిహాన్ రెడ్డి లకు రాఖీలు కట్టి సంతోషాన్ని పంచుకున్నారు. చిన్నాపెద్దా అందరూ ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "రాఖీ పండుగ అనేది అక్కా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమ, అనుబంధానికి ప్రతీక. ఈ పండుగ మన కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుంది" అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్నేహం, ప్రేమ, పరస్పర సహకారం మన సమాజానికి మూలస్తంభాలని అన్నారు.


# రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంపేదల మనిషి జగ్గారెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్. ఎంపీగా గెలిచి సంగారెడ్డి ఏం అభివృద్ధి చేశావో చెప్పాలి. కందుకూరి అనూష,కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపూర్ ప్రజా జ్యోతి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలును కందుకూరి అనూష కృష్ణ శనివారం తీవ్రంగా స్పందించారు. జగ్గారెడ్డి అట్టడుగు స్థాయి నుండి ఎదిగి, ప్రజల్లోనే కలిసిమెలిసి జీవించి, మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన పేదల మనిషి జగ్గారెడ్డి అని అన్నారు. పేదల సమస్యలు వింటూ, ఎల్లప్పుడూ వారితో ఉండే నాయకుడి మీద విమర్శలు చేయడం ఏంటని అనూష కృష్ణ మండిపడ్డారు. ప్యాకేజీ ఇచ్చి బి ఫామ్ తెచ్చుకొని ఎంపీగా పనిచేసిన నువ్వు సంగారెడ్డి నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశావో చెప్పాలన్నారు. ప్రజల్లో నుంచి వచ్చిన మా నేత జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి నీకుందా?" అని అనూష కృష్ణ ప్రశ్నించారు. జగ్గారెడ్డి పై ఇలాంటి మళ్లీ చేస్తే వ్యాఖ్యలు "ఖబర్దార్" అని కందుకూరి అనూష కృష్ణ ఘాటుగా హెచ్చరించారు.లో ఆడబిడ్డలకు అందరికీ ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రాఖీ పౌర్ణమి సందర్భంగా నా అక్క చెల్లెళ్లకు చీరలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనని అందరూ తమ సోదరునిలా భావించి ప్రజాసేవలో తనతో అందరూ కలిసి రావాలని కోరారు. మునుముందు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి తన తాతగారైన మాజీ సర్పంచ్ శంకరప్ప ప్రజలకు చేసిన సేవను మర్చిపోకుండా, ప్రజల్లో ఒక్కడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల రాము, కుమ్మరి లింగం, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, రెడ్డి మైసయ్య, ఉడుత శ్రీమన్, తోపాటు తదితరులు ఉన్నారు

# అన్నదమ్ముల. అక్కా చెల్లెళ్ల.దేశ రక్షణ ప్రతిరూపమే రాఖీ పౌర్ణమి పండగ



**కల్హే ర్. 9.ఆగస్టు. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లోని ఊరు వాడ లలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ తమ తమ బంధువులకు చెందిన అక్కాచెల్లెళ్లకు పాదాభివంద సమర్పించి తమ చేతులకు రాఖీలను కట్టించుకోవడం జరిగింది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ ప్రతి చెల్లి. అక్క సుదీర్ఘ ప్రయాణం చేసి తమ తోబుట్టువుల కొరకు నీటి రాఖీ పౌర్ణమి రోజు కొరకు నిరీక్షణ చేస్తూ కష్టాలను నష్టా ల భరిస్తూ తమ తోబుట్టువుల దగ్గరికి వచ్చి శుభం కలగాలని.సౌకర్యాలు అన్ని రకాల శుభ సౌకర్యాలు కలగాలని అందరి సుఖశాంతులతో ఉండాలని అక్కా చెల్లెలు తమ అన్నదమ్ములకు దీవెనలు ఆశీర్వదించారు


## పేకాట రాయుల్ల అరెస్ట్

**ఇన్నోవా కారు.. నగదు స్వాధీనం**



**కొల్చారం (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని చిన్న ఘనపూర్** శివారులో గల ఏడుపాయలకు వె ల్లె రెండవ బ్రిడ్జి సమీపంలోని అంకుశం గెస్ట్ హౌస్ లోని రూమ్ నెంబర్ 3 పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కొల్చారం ఎస్ఐ మోహినోద్దీన్ తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా ఐదుగురు పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామానికి చెందిన 1)గుండు మాణిక్ రెడ్డి, 2)ఏనుగు గోవర్ధన్ రెడ్డి 3). మాచన్న గారి నరేందర్ రెడ్డి 4). రుద్రారం రవీందర్ రెడ్డి 5). కాడి గారి రాజశేఖర్ రెడ్డి మూడు ముక్కల పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోగా వారి వద్ద నుండి 29.370 రూపాయలు మరియు ఐదు సెల్ ఫోన్లు మరియు ఇన్నోవా కృష్ణ కారును స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## భారీ వర్షానికి కుప్పకూలిన ఇల్లు



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** శనివారం చిన్న శంకరంపేట మండలం లో భారీ వర్షం పడింది. ఈ వర్షానికి మండల పరిధి సూరారం గ్రామంలో దీవెన అనే మహిళ ఇల్లు శనివారం కురిసిన భారీ వర్షానికి కుప్పకూలిపోయింది. ఇల్లు కూలి పోవడంతో ఇంటిలో ఉన్న నిత్యవసర వస్తువులు తోపాటు పాత్రలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయమై తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు బాయిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

## ఆత్మీయ బంధానికి ప్రతిరూపం రక్షాబంధన్....

**తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క.....**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట్ లో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు -ప్రతి ఇంటఅనురాగానికి ప్రతీకకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను పెద్దశంకరంపేట మండలంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల్లో కూడా శని వారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా ఆడపడచులు తమ పుట్టింటిలకు వెళ్లి అన్నయ్యలకు చెల్లెల్లు... తమ్ముళ్లకు చెల్లెల్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు. మహిళలు కుటుంబసభ్యులతో నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు....

# ఆత్మీయ అనురాగాల సంబరాలతో రాఖీ పండుగ,

, తోబుట్టువులకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టిన ఆడపడుచులు,,

,,, రెండు రోజుల రాఖీలు పూలు పండ్లు స్వీట్లతో కోలాహలం,



, ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 9 ప్రపంచంలో ఎన్నో రకాల బంధాలు ప్రేమలు ఒక జీవి తో మరొక జీవికి ముడి వేయ పడతాయని అనుభవాల శాస్త్రాలు తెలుపుతాయి.తల్లి తండ్రి ప్రేయసి ప్రేమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రపంచంలో కొనలేనిది తల్లి ప్రేమ అయితే తల్లికి మరో రూపంగా తోబుట్టువైన చెల్లెలి అనురాగం విడ తీయరానిదిగా ఉంటుంది. చెల్లెలిని వేరే ఇంటికి పెళ్లి చేసి పంపించిన ఆమె బంధాలు తల్లిదండ్రులతో కన్నా అన్నదమ్ములతోనే తరతరాలుగా ఉంటుందని అన్నాచెల్లెల ఆత్మీయ బంధం దానికి ప్రతిరూపంగా రాఖీ బంధన్ పండుగ. తెలంగాణ ప్రాంతంలో ఎంతో అనురాగంతో కొనసాగుతుంది. రామాయంపేట పట్టణంలో మండల పరిధిలోని కాకుండా ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున ఆడపడుచులు రాఖీలు కొనుగోలు కాకుండా పూలు పండ్లు మిఠాయిలు రామాయంపేట 44వ రహదారి కోలాహలంగా మారింది. రాకి దుకాణంలో కొనుగోలు జరిగాయి.ఇదే కాకుండా శనివారం ఉదయం నుండి ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు తమ తోబుట్టువులు కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్న చిన్నపిల్లలను చంకలో వేసుకొని వారికోసం పండ్లు స్వీట్లు రాఖీలు తీసుకొని బస్సుల్లో ఆటల్లో తమ సహాయకుల బైకులపై వెళ్లి ఎంతో ఆత్మీయత అనురాగం ప్రేమానురాగాలతో తమ అన్నదమ్ములకు మంగళారతులు ఇవ్వడం జరిగింది. తమ అన్నదమ్ములు ఇచ్చే నా కానుకల కన్నా వారి శ్రేయస్సు కోరి తమ బంధం తరతరాలుగా ఇలా ఉండాలని ఆడపడుచుల ఈ అద్భుత కార్యక్రమం రాఖీ బంధన్ .

## రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలో ఆడబిడ్డలకు అందరికీ ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రాఖీ పౌర్ణమి సందర్భంగా నా అక్క చెల్లెళ్లకు చీరలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనని అందరూ తమ సోదరునిలా భావించి ప్రజాసేవలో తనతో అందరూ కలిసి రావాలని కోరారు. మునుముందు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి తన తాతగారైన మాజీ సర్పంచ్ శంకరప్ప ప్రజలకు చేసిన సేవను మర్చిపోకుండా, ప్రజల్లో ఒక్కడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల రాము, కుమ్మరి లింగం, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, రెడ్డి మైసయ్య, ఉడుత శ్రీమన్, తోపాటు తదితరులు ఉన్నారు

# శ్రీరామ స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి...

– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి



**మనోహరాబాద్, ఆగస్టు, 09 ( ప్రజా జ్యోతి )** శ్రీరామా స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యంపై వెంటనే చర్యలు చేపట్టాలి. మరణించిన కార్మికుడికి 50 లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికుడికి 25 లక్షలు ఇచ్చి మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలి.సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి. శనివారం డిమాండ్ చేశారు. మనోహరబాద్ మండలం లోని కలకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరామ స్పిన్నర్స్ పరిశ్రమలో నాణ్యతలేని ట్యాంక్ వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికుడు మనోహరబాద్ గ్రామానికి చెందిన బల్ రెడ్డి మరణించడంతోపాటు, కాలకల్ గ్రామానికి చెందిన రవికి కాలు విరగడం జరిగింది. మరణించిన కార్మికుడికి 50 లక్షలు నష్టపరిహారంతో పాటు తీవ్రంగా గాయపడిన రవికి 25 లక్షలు ఇచ్చి మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని, నాణ్యతతో లేని ట్యాంకును నిర్మించి ఒక కార్మికుడి మరణానికి,మరో కార్మికుడి తీవ్రంగా గాయపడ్డదానికి కారణమైన శ్రీరామ స్పిన్నర్స్ యజమాన్యం పైన వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న తనిఖీలు చేయాల్సిన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టర్స్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, తనిఖీలు చేపట్టకపోవడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ముందస్తుగా తనిఖీలు చేపట్టినట్లయితే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావని, శనివారం, జరిగిన ప్రమాదంలో ముందస్తుగా తనిఖీలు చేపట్టని అధికారిపై ఉన్నతాధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి మరణించిన కార్మికుడికి 50 లక్షల నష్టపరిహారం తో పాటు, గాయపడ్డ కార్మికుడికి 25 లక్షలు నష్టపరిహారం ఇచ్చి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అలాగే మరణించిన కుటుంబంతోపాటు గాయపడ్డ కార్మిక కుటుంబాలకు సిఐటియు అండగా ఉంటుందనిఆయన అన్నారు.


## టేక్మాల్ లో ఘనంగా రాఖీ వేడుకలు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** టేక్మాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పర్వదిన వేడుకలను పురస్కరించుకొని అక్క చెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కడుతూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష అంటూ రాఖీలు కట్టారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు వెళ్లేందుకు మహిళలు అత్యధికంగా ప్రయాణం చేయడంతో ప్రధాన కూడలన్నీ కిటకిటలాడాయి.

## రైతు బీమా దరఖాస్తు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

ఏ.డీ ఏ.. నూతన్ కుమార్



**కల్హే ర్. 9. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో ని నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న ప్రతి గ్రామానికి అర్హత ఉన్న రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా పథకానికి సంబంధించి జూన్ 5లోగా భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన నూతన పట్టాదారులకు అవకాశం కల్పించినట్లు నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్ శనివారం తెలిపారు. ఆగస్టు 13లోగా 18 నుంచి 59 ఏళ్ల వయసున్న స్త్రీ పురుషులు అర్హత ఉన్న లబ్ధిదారులు రైతు బీమా నమోదుకు కొరకు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాసుబుక్, నామిని ఆధార్ కార్డుతో రైతులకు దగ్గర్లోని రైతు వేదిక లేక సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు. పూర్తి వివరాలతో దరఖాస్తులను అందివ్వాలని తెలిపారు.

# రక్షాబంధ న్ పురస్కరించుకొని ఆర్టీసీ ఉద్యోగులకు భోజన సౌకర్యం కల్పించిన డిపో మేనేజర్ మల్లేశం



**కల్హే ర్. 9.ఆగస్టు. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ లో గల బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ మానిటరింగ్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖేడ్ డి. ఎం. మల్లేశం సందర్శించి మానిటరింగ్ కమిటీ పని తీరును పర్యవేక్షించారు. రక్షాబంధన్ సందర్భంగా ఖేడ్ నుంచి లింగంపల్లి, పటాన్చెరు సికింద్రాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా బస్సు సౌకర్యాలను కల్పించినట్లు డి. ఎం. తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు అందరికీ భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని డబుల్ డ్యూటీ చేసే కండక్టర్ డ్రైవర్లకు వెజ్ బిర్యానీ ఏర్పాటు చేయడం జరిగినద డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన కోరారు. ఇందులో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అలాగే డిపో సూపర్వైజర్లు డిపో ఉద్యోగులు అందరు కూడా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# యజ్ఞం వేద రసాయనక క్రియ





దివి నుండి భూమికి వర్షాలను తెచ్చే సాధన,,,
,,,ఇత్తారమ్మ దేవాలయంలో విశ్వ శ్రేయస్సు యజ్ఞం,,,
, గుడి పురోహితుల వేద విద్యార్థుల చేత యజ్ఞం,,,,

**,, ప్రజాజ్యోతి రామయంపేట్ ఆగస్టు 9,,,,** విశ్వంలోని అంతర్గత శక్తుల నుండిభూమండలానికి వర్షాన్ని స్వచ్ఛమైన ప్రాణవాయువును తగినంతగా చేకూర్చక్రియ యజ్ఞం వేదాల నుండి సృష్టి జరిగిన ఈ యజ్ఞక్రియ ఒకప్పుడు ప్రపంచమంతా వ్యాపించి ఉండేదని దాని ద్వారానే తగినంత వర్షం ప్రాణవాయువు అందించే ప్రక్రియను వేదాలు వేద ఋషులు ఏర్పాటు చేశారు. స్పష్టమైన మంత్రోచ్ఛారణ తో పాటు నెయ్యి వివిధ వృక్షాల సమిధలను అనగా పుల్లలను మండించి వాటి పొగ ద్వారా సూర్య మండలం తో పాటు వివిధ ఇతర మేఘ మండలాల్లో ఉన్న మంచు రూపంలో ఉన్న నీటిని కరిగించి వర్షంగా కురిపిస్తాయని గత పూర్వంలో యజ్ఞాల ద్వారానే వర్షం కాలవనుగుణంగా సాధ్యమయ్యేది అని తెలుపబడింది. ఒకప్పుడు ప్రపంచమంతా ప్రతి ఇంటిలో యజ్ఞక్రియ నిర్వహించి తమకు అవసరమైన వర్షం ప్రాణవాయుల ద్వారా అనేక సంవత్సరాలు జీవించారని శాస్త్రాలు తెలుపుతాయి. ప్రాపృత్తులు కొన్ని సంవత్సరాల క్రితం భారతీయులు చేసే యజ్ఞము ఫలితాలు లేని మూఢనమ్మకాలుగా కొట్టి పారేశారు. కానీ పరిశోధనల అనంతరం అందులో వాడే వివిధ రకాల సమిధలు వస్తువులు ద్వారా రసాయనిక క్రియలు జరుగుతాయని ముఖ్యంగా యజ్ఞంలో వాడే సమితలు మామిడి జువ్వి మఱ్రి రావి మోతుకు ఈ చెట్లు ఆయుర్వేదికంగా కాయకల్ప చికిత్స తో పాటు అనేక వ్యాధులను నివారించి వీటి ఆకులలో వీళ్ళలో విద్యుత్ తరంగాలు ఉన్నాయని పరిశోధన ద్వారా తెలుస్తున్నది. పొగ వచ్చే సమిధలని ఋషులు ఎంపిక చేయడం అంటే పొగ నశించకుండా ఎంత దూరమైనా ప్రయాణం చేస్తుంది. అందుకే యజ్ఞం ద్వారా వచ్చే రసాయనికక్రియా సూర్య మండలాన్ని కాకుండా మేఘ మండలాల్లో నిల్వ ఉన్న రూపంలో ఉన్న నీటిని కదిలించి కరిగించి వర్షాలుగా కురుస్తాయి. అంతేకాకుండా వేదమంత్ర శబ్ద తరంగాలు యజ్ఞం చేస్తున్న పరిసర ప్రాంతంలోనే కాకుండా పొగతో పాటు ప్రయాణించి ధ్వని తరంగాలతో పని చేస్తాయని పరిశోధనలు నిరూపించాయి. రామాయంపేట పట్టణంలోని చిత్తార అమ్మ దేవాలయంలో ఆలయ పూజారి పురోహితుడు జున్నోజి నాగరాజు అతని రామకృష్ణ వేద మఠం ద్వారా వేద విద్య శిక్షణ పొందుతున్న వేద విద్యార్థుల చేత ప్రతి అమావాస్య పున్నానికి యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఇది విశ్వ శ్రేయస్సు పరిసర ప్రాంతాల పరిశుభ్రత ప్రాణ వాయు వు విస్తరణకు పనిచేస్తుందని తెలిపారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హుస్నాబాద్, ఆగస్టు (09 ) ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతాల శివా రెడ్డి యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఎదగడానికి మంచి వేదిక అని అన్నారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున తమ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీనవేని రాకేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శుల అఖిల్, చైతన్య, అనీల్, పట్టణ అధ్యక్షులు చేన్నవేణి విద్యాసాగర్ యాదవ్,మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, దాము, సాయి కుమార్, శివ సాయి, వేణు, శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు నగేష్, యువజన కాంగ్రెస్ పట్టణ, మండలాల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో చండీ హోమము



**హుస్నాబాద్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో శనివారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి పౌర్ణమికి నిర్వహించే చండీ హోమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాగణపతి పూజ, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకం, కుంకుమ పూజ, చండీ హోమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి పద్మ రవీందర్, పున్న సది, వల్లపు రాజు, మర్యాల రాజిరెడ్డి, అర్చకులు తాటికొండ పరమేశ్వర్, సిబ్బంది నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీకురు రమేష్, వీర రాజు, కొత్తకొండ దేవస్థానం అర్చకులు తాటికొండ వినయ్ శర్మ, కాంచనపల్లి శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ డైరెక్టర్ కు సన్మానం



**జగదేవపూర్: ఆగస్టు 09(ప్రజాజ్యోతి)**జగదేవపూర్ మండలంలో శ్రీ కొండపోచమ్మ ఆలయం డైరెక్టర్ వెంకటరాంరెడ్డిని శనివారం వట్టిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అమరేందర్ రెడ్డి, మునీర్, చంద్రారెడ్డి, హన్మంతరెడ్డి, బాలరాజు, నర్సింహులు, ప్రభాకర్, సాయిబాబా, విధ్యాదర్, సుదర్శన్, సత్యనారాయణ, రమేష్,స్వామి,నరేందర్ రెడ్డి, దేవదానం పాల్గొన్నారు.

## ఊరురా రాఖీ పండుగ సంబరాలు



**రాయపోల్ ఆగష్టు 09(ప్రజాజ్యోతి)**రాఖీ పౌర్ణమి పండగ పర్వదినం సందర్భంగా శనివారం రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే ఆడబిడ్డలు అమ్మగారింటికి వెళ్లి అన్నదమ్ములకు రాఖీలు కట్టి అనుబంధాలను చాటుకున్నారు. అన్నదమ్ములు అక్క చెల్లెలకు కట్నకానుకలు అందించి పది కాలల పాటు ఆయురారోగ్యలతో భగవంతుడి ఆశీస్సులతో బాగుండాలని ఆకాంక్షించారు.

# ఆగస్టు 13 వ తేదీ లోపు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి



**జగదేవ్ పూర్ : ఆగస్టు 09(ప్రజాజ్యోతి)**మండల పరిధిలోని కొత్త పట్టాదారు పాస్ బుక్ లు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీ లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తుకు అర్హులని అన్నారు. మండలంలోని జగదేవ్ పూర్, ఇటిక్యాల, తీగుల్, మునిగడప, తిమ్మాపూర్ మరియు చాట్లపల్లి రైతు వేదికల్లో 2025 సంవత్సరానికి గాను రైతు బీమా నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చేపట్టారని తెలిపారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంతకుముందు సంవత్సరాల్లో రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకుముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలచిన రైతులు ఆగస్టు 12 వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని అన్నారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువజన కాంగ్రెస్ పెద్ద పాత్ర పోషించాలి



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):**భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో యువజన కాంగ్రెస్ పెద్ద పాత్ర పోషించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి యూత్ కాంగ్రెస్ నేతలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో యువకుల పాత్ర ఉండాలని 21 సంవత్సరాలకే ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కల్పించారు. ప్రజాస్వామ్య నిర్మాణంలో యువకుల పాత్ర ఉండాలని వచ్చిన కలిగిన నాయకత్వం ఉన్న కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అన్నారు. రాబోయే ప్రజాస్వామిక ఆలోచనతో మన నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా చెప్తున్న నఫ్రత్ చోడో భారత్ జోడో అని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పోరాడుతున్నారు. క్విట్ ఇండియా దినోత్సవం ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించి అనేక సంవత్సరాలు స్వతంత్ర సాధన కోసం పోరాడి ప్రాణాలు అర్పించి స్వతంత్రాన్ని సాధించుకున్నాం అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకొని స్వేచ్ఛ ప్రజాస్వామికంగా మన హక్కులను మనం వినియోగించుకుని మంచి వాతావరణంలో రాజకీయాలు కలుషితం చేసే విధంగా వ్యవస్థ నడుస్తుందన్నారు. దానిని అధిగమించడానికి యువజన కాంగ్రెస్ చాలా శ్రమ పడాలన్నారు. స్వతంత్ర ఉద్యమంలో మనం పోరాడకపోవచ్చు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు చేసుకున్నాం అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో యువజన కాంగ్రెస్ పెద్ద పాత్ర పోషించాలన్నారు. రాబోయే రాజకీయ వ్యవస్థలో యువజన కాంగ్రెస్ పాత్ర పెద్దగా ఉండి భవిష్యత్ రాజకీయ నిర్మాణంలో ప్రజాస్వామికంగా ఉండాలన్నారు.

## ఊరురా రాఖీ పండుగ సంబరాలు



**జగదేవపూర్: ఆగస్టు 09(ప్రజాజ్యోతి)** రాఖీ పౌర్ణమి పండగ పర్వదినం సందర్భంగా శనివారం జగదేవపూర్ మండలం అన్ని గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే ఆడబిడ్డలు అమ్మగారింటికి వెళ్లి అన్నదమ్ములకు రాఖీలు కట్టి అనుబంధాలను చాటుకున్నారు. అన్నదమ్ములు అక్క చెల్లెలకు కట్నకానుకలు అందించి పది కాలల పాటు ఆయురారోగ్యలతో భగవంతుడి ఆశీస్సులతో బాగుండాలని ఆకాంక్షించారు. అలాగే భార్యలు భర్తలు రాఖీ కట్టి ఎల్లప్పుడూ రక్షణ ఉండాలని కోరుకున్నారు.

## అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు**



**రాయపోల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి, రక్తసంబంధాలకు ప్రతీక రక్షా బంధన్ అని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శనివారం రాయపోల్ మండల పరిధిలో అన్ని గ్రామాలలో సోదరీ సోదరీమణులు రాఖీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అనగానే అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అనురాగాలు, రక్త సంబంధాలకు ప్రతీకగా నిర్వంచుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రాఖీ వేడుకలు నిర్వహించడం ద్వారా అన్న చెల్లెల మధ్య కల్మషంలేని సోదరభావం నెలకొల్పబడుతుందన్నారు. సమాజంలో ఎన్నో అసాంఘిక కార్యకలాపాలకు, దుర్ఘటనలకు, చెడు వ్యసనలకు యువత అలవాటు పడుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా యువత వారి జీవితాలను అంధకారం చేసుకోకూడదని బాల్య దశ నుండే పిల్లలను వినయం, క్రమశిక్షణతో పెంచాలన్నారు. పిల్లల నడవడిక పై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు. సోదరులకు సోదరీమణులు రాఖీలు కడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.